రైతుగా మారి నాటు వేసిన ఎమ్మెల్యే బీఎల్ ఆర్

మాడ్గులపల్లి : నాట్లు వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మాడ్గులపల్లి, జూలై 26: మండలంలోని బొమ్మకల్ గ్రామ శివారులోని రైతులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాట్లు వేశారు. అలాగే మరో రైతు పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము చేశారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రూ.లక్ష రుణమాఫీ అందరికీ అందిందా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.అనంతరం మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండ మారయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఎమ్మెల్యే శుక్రవారం మారయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మిర్యాలగూడ, జూలై 26 : మిర్యాలగూడలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్లాస్టిక్ కవర్ల హోల్‌సేల్ వ్యాపారులు, మార్కెట్‌లోని కూరగాయలు, పలు వ్యాపారులను కలిసి ఆగస్టు 1 నుంచి పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని, అమ్మకాలను పూర్తిగా తగ్గించాలని, 7వ వరకు ప్లాస్టిక్ కవర్ అనేది లేకుండా చేయాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందన్నారు. ఆగస్టు 15 నాటికి మిర్యాలగూడ ని యోజకవర్గం పూర్తిగా ప్లాస్టిక్ కవర్ల రహితంగా మార్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సర్కారు పని చేస్తున్నదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి ప్రభుత్వం రూ. కోటి కేటాయించిందని, అందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ నిధులతో పాఠశాలలో కావాల్సిన లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్‌ల్యాబ్, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చుదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను పూలమొక్కను అందిస్తున్నమాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, జూలై 26 : ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శరత్ చంద్ర పవార్‌ను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శుక్రవారం నల్లగొండలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పోలీస్ యంత్రాంగం అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి పనిచేయకుండా చట్టబద్ధంగా పని చేసేలా చూడాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ పెద్దవూర మండలాధ్యక్షుడు రవినాయక్ ఉన్నారు.

సాగుకు అడ్డు పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ, జూలై 26 : తన పట్టా భూమిలో సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కుట్టూరు వెంకట్‌రెడ్డి గోవిందమ్మ శుక్రవారం కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. దామరచర్ల గ్రామ శివారులోగల సర్వే నంబర్ 602/అలో 5.15 ఎకరాలు పట్టా భూమి కలిగి ఉందని 20 ఏండ్లుగా సాగు చేసుకుంటున్నామని, అయితే ఫారెస్ట్ అధికారులు మూడ్రోజులుగాసాగుకు అడ్డు పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. 2003 సంవత్సరంలో కుట్టూరు నర్సిరెడ్డి నుంచి తన భార్య కుట్టూరు గోవిందమ్మ కొనుగోలు చేసిందని అప్పటి నుంచి వరి, మెట్టసాగు చేస్తున్నామన్నారు. 2015లో తన సమీప బంధువులు భూమిని ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారని, దీనిపై తాము కోర్టుకు వెళ్లగా ఫోర్జరీ జరిగినట్లు నిర్ధారించి తననే సాగు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని వెంకట్‌రెడ్డి తెలిపారు.

ఈ విషయమై తాను ఈనెల 20న డీఎస్పీకి సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా అడ్డుకోవడంతో ఆర్డీఓకు ఫిర్యాదు చేయగా దామరచర్ల తహసీల్దార్‌ను విచారించి తమకు న్యాయం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు చేస్తు న్న ఇబ్బందులను తొలగించి తాను వ్యవసాయం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని..

దామరచర్ల : మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విరివిగా నాటిన కోనోకార్పస్ జాతి మొక్కలను తొలగించాలని కోరుతూ తెలంగాణ యువజన హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండారపు నాగేశ్వర్‌రావు శుక్రవారం మిర్యాలగూడలో ఆర్డీఓ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ అమెరికాకు చెందిన కోనోకార్పస్ మొక్కలను హరితహారంలో గ్రామాల్లో రోడ్డు కిరువైపులా ఇష్టారాజ్యాంగ నాటు తున్నారన్నారు. వీటి వల్ల గ్రామాల్లో ప్రజలు, పశువులు, పక్షులు అనారోగ్యం పాలవు తున్నాయని వీటి ప్రభావంతో ప్రజలకు ఆరోగ్యాలకు ప్రమాదామని శాస్త్రవేత్తలు జరిపిన అధ్యయనంలో తేలిం ద న్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కొండారపు శ్రీనివాస్ తదితరులున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, జూలై 26: మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలోని దిలావర్‌పూర్ రోడ్డు వద్ద అక్రమంగా ఆటోలో తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 5గంటల సమయంలో దిలావర్‌పూర్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ధనావత్ నాగు ఆటోలో 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. అతడ్ని విచారించగా ఏడుకోట్ల తండా వైపుగల వివిధ గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి ఆటోలో తరలిస్తున్నట్లు చెప్పారు. పట్టుబడిన బియ్యాన్ని స్టేషన్‌కు తరలించి నాగుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కళారత్న నేషనల్ అవార్డుకు గేయవర్ధిని ఎంపిక

మిర్యాలగూడ, జూలై 26: మిర్యాలగూడ పట్టణానికి చెందిన మెట్రో లెటర్స్ రైటర్ ప్రముఖ కళాకారి గుంటూరు గేయవర్ధిని కళారత్న నేషనల్ అవార్డు –2024 సంవత్సరానికి ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఆహ్వాన పత్రాన్ని గేయవర్ధిని తండ్రి గుంటూరు శ్రీనివాస్‌కు హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో అవార్డును గేయవర్ధినికి అందజేయనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, KAPPALA SANDHYA RANI, W/o. KAPPALA SRINIVAS (OLD NAME) R/o H.No. 6-1-206/3, Vidya Nagar, Boyawada, Nalgonda Town and Dist, Telangana I have Changed My Name to SOMAGANI SANDYA RANI W/o KAPPALA SRINIVAS (New Name)

డాక్యుమెంట్ పోయినది
నేను, కొప్పోలు రాజేంద్రప్రసాద్ తండ్రి: శేషగిరిరావు, ఇ.నెం.28-842, విద్యానగర్, మిర్యాలగూడ - 508207. నా ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1563/1990, SRO, మిర్యాలగూడ & మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ ఒరిజినల్ కాపీలు, నా ప్లాటు డాక్యుమెంట్ నెం. 5485/2013, SRO, మిర్యాలగూడ. మిర్యాలగూడలో ప్రయాణిస్తుండగా పోయినది.
దొరికిన వారు సంప్రదించగలరు.
8121872009
9642111144

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | కోదాడ : 9182777636

దోనకల్ పల్లె ప్రకృతి వనం సందర్శించిన కలెక్టర్

● మొక్కలు ఎండిపోవడంతో కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం ● సంజాయిషీ ఇవ్వాలని ఆదేశం

దోనకల్ పల్లెప్రకృతి వనంలో ఎండిపోయిన మొక్కలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ రూరల్, జూలై 26 : మండలంలోని దోనకల్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనంను కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం సందర్శించారు. ప్రకృతి వనంలో నాలుగు ఏండ్ల క్రితం నాటిన జామ చెట్టు ఎండిపోవడం పంచాయతీ కార్యదర్శి , ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వం ప్రకృతి వనాలను ఏర్పాటు చేసిందని, వాటిని రక్షించాల్సిన బాధ్య త మీపై లేదా అని ప్రశ్నించారు. వారంలో రెండు సార్లు ట్యాంకర్ మొక్కలు నీళ్లు పోస్తే వాటిని కాపాడుకోవచ్చన్నారు. చెట్లు ఎండిపోవడానికి కారణమైన మీమ్మల్ని సస్పెన్షన్ చేయాల్నా ...మీ పై ఏ చర్యలు తీసుకోవాలో సంజాయిషీ లెటర్ రాసి ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఏపీ ఎం వినోద, పంచాయతీ కార్యదర్శి సువర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్ ఉన్నారు.

కార్గిల్ అమరవీరుల త్యాగాలు మరవలేనివి

నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో కార్గిల్ దివస్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు, అధికారులు

త్రిపురారం : శ్రీనివాస్ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న సభ్యులు

● సైనిక సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు సంది పాపిరెడ్డి

నల్లగొండ సిటీ, జూలై 26 : దేశరక్షణ కోసం పోరాటం చేసిన కార్గిల్ అమరుల త్యాగాలు మరవలేనివని సైనిక సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు సంది పాపిరెడ్డి అన్నారు. కార్గిల్ దివస్ సందర్భంగా శుక్రవారం సైనిక సంక్షేమ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయ న పాల్గొని మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన సైనికులు ప్రజల గుండెల్లో చిరకాలం గుర్తుండి పోతారన్నారు. సైనికులకు తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు వారికి 5 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని పేర్కొన్నారు. దాంతో పాటు క్యాంటిన్‌ను జిల్లాకు మంజూరు చేయాలన్నారు. అనంతరం మాజీ సైనిక కుటుంబాలను సన్మానించారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల ర్యాలీ

రామగిరి : నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ దివస్ ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఎన్‌జీ కళాశాల పూర్వ విద్యార్థి ,ఆర్మీ జవాన్ ఈరట్లు మహేశ్ గురువారం అస్సాంలో మృ తి చెందడంతో ఆయన చిత్రపటానికి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, ఎన్‌సీసీ అధికారులు సుధాకర్,నర్సింహ పాల్గొన్నారు.

జనగణమన కమిటీ ఆధ్వర్యంలో ..

త్రిపురారం : మండల కేంద్రంలో జనగణమన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. కొణతాలపల్లి గ్రామానికి చెందిన మిట్ట శ్రీనివాస్ రెడ్డి కార్గిల్‌లో వీర మరణం పొందడంతో ఆయ న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పులిజాల విష్ణుకుమార్, షేక్ దస్తగిరి, కటికం మల్లికార్జున్, జానకిరాంరెడ్డి, బైరం శ్రీను పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస తరగతులు

నార్కట్‌పల్లి, జూలై 26 : ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం హైస్కూల్‌లో గురువారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మెటివేషన్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ సభ్యులు కన్నెబోయిన నర్సింహ, పాలకూరి రమేశ్, హెచ్ఎం కృష్ణయ్య, హిమజ, శ్రీనివాస్, గీత పాల్గొన్నారు.

నల్లగొండలో ముగిసిన జాబ్ మేళా

నల్లగొండ రూరల్, జూలై 26: నల్లగొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా ముగిసింది. ఈ మేళాకు మూడు ప్రముఖ కంపెనీల హాజరు కాగా మొత్తంగా 65 మంది నిరుద్యోగులు ఈ మేళాలో పాల్గొన్నారు. వీరిలో 22 మంది ప్రాథమిక ఎంపికగా ఇద్దరు పేటీఎం సంస్థలో ఉద్యోగం సాధించారు. ఉద్యోగం పొందిన వారికి ఉపాధి కల్పన కార్యాలయం జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల రెండు జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు.

వాడపల్లి ఆలయాల ప్రసాదాల విక్రయ ఆదాయం రూ.10.35 లక్షలు

దామరచర్ల, జూలై 26: మండలంలోని వాడపల్లి మీనాక్షీ అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రసాదాల విక్రయాలకు 10.35 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ మృత్యుంజయశాస్త్రి తెలిపారు. ఆగస్టు , 2024 నుంచి జూలై 31, 2025 వరకు ఏడాది పాటుగా ఆలయం వద్ద లడ్డూ, పులిహోర, కొబ్బరికాయల అమ్ముకునేందుకు శుక్రవారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో 30 మంది హాజరుకాగా అందులో 22 మంది డిపాజిట్లు కట్టి పాల్గొన్నారని, కొబ్బరి కాయలు, పూజ సామగ్రి అమ్ముకునేందుకు రూ.5.60 లక్షలు, లడ్డూ, పులిహోర అమ్ముకునేందుకు 4.75 లక్షలకు వేలం దామరచర్లకు చెందిన వారు వేలం హక్కులను దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్దయ్య, అనిమిరెడ్డి, వరలక్ష్మి, లలి త, తిరుమల్‌రెడ్డి, బ్రహ్మం, పూజర్లు సాంబశివ రావు, తరుణ్ పాల్గొన్నారు.

కళావేదిక మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా వనం లింగయ్య

వనం లింగయ్య

మునుగోడు, జూలై 26 : తెలంగాణ కళావేదిక మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా చౌల్లెడు గ్రామానికి చెందిన వనం లింగయ్య, ఉపాధ్యక్షుడిగా రడం నర్సింగ్ రావును నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా కిరణ్‌కుమార్ శుక్రవారం నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు : సీఐ వెంకటయ్య

సదస్సులో మాట్లాడుతున్న సీఐ వెంకటయ్య

మునుగోడు, జూలై 26: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు అని చండూరు సీఐ వెంకటయ్య అన్నారు. పోలీసు శాఖ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం పాఠశాలల విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాగా చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. యువత అల్కహాల్ తీసుకోవడం ప్రస్తుతం స్టేటస్ సింబల్‌గా మారిందని, భవిష్యత్తును మర్చిపోయి జీవితాన్ని నాశం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మిమ్మల్ని ప్రయోజకులను చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారని, వారి ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. సమావేశంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, నాయకులు మల్లం మహేశ్, ఖమ్మంపాటి శంకర్, నాంపల్లి చంద్రమౌళి,మిర్యాల భరత్, వరికుప్పుల ముత్యాలు, వంశీ, శివ, రాజు, పాల్గొన్నారు.

హాస్టళ్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి : డీటీడబ్ల్యూఓ

వంట మనుషులకు సూచనలిస్తున్న రాజ్‌కుమార్

చందంపేట(దేవరకొండ), జూలై 26 : గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహించే వంట మనుషులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని డీటీడబ్ల్యూఓ రాజ్‌కుమార్ సూచించారు. శుక్రవారం గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పని చేసే వంట మనుషులకు దేవరకొండలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ గోపి పలు సూచనలు చేశారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవడం పాటు తాజాదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏటీడీఓ ఎం.శ్రీనివాస్, ఏసీఎంఓ డీవీనాయక్, వసతి గృహ అధికారి సైదానాయక్, రమేశ్‌నాయక్, లక్ష్మణ్, పరంజ్యోతి, పూలియా పాల్గొన్నారు.

శిథిలావస్థలో మునుగోడు ఎస్సీ హాస్టల్ భవనం

● కొత్త భవనానికి నిధులు కేటాయించాలని ఆందోళన

హాస్టల్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు, కేవీపీఎస్ నాయకులు

మునుగోడు,జూలై 26 : మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం హాస్టల్ విద్యార్థులతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మునుగోడు వసతి గృహంలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎప్పుడూ పెచ్చులూడుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌ను వెంటనే వేరే ప్రైవేటు భవనంలోకి మార్చాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంటిపాక అయోధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

మాడ్గులపల్లి : విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు

అడవిదేవులపల్లి: బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

మాడ్గులపల్లి, జూలై 26: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పదోన్నతి, బదిలీపై వెళ్తున్న చింతకాయల రామచంద్రు, కొల్లోజు అరుణ్‌కుమార్ ఉపాధ్యాయులను మండల నోడల్ అధికారి సీహెచ్.వెంకటమ్మ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు ప్లేట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాములు పాల్గొన్నారు.

మొల్కచర్ల ప్రాథమిక పాఠశాలలో..

అడవిదేవులపల్లి :మొల్కచర్ల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పనిచేస్తున్న వెంకట్రామ్, ఉపాధ్యాయులు రమాదేవి, గుర్రం గోపిలు బదిలీపై వెళ్తున్నందున కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమావత్ వరలక్ష్మి వారిని శాలువాతో సన్మానించి మాట్లాడారు. మాజీ సర్పంచులు పెరుమాళ్ల శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, గురవయ్య, దైవ వెంకయ్య, మాజీ ఎంపీటీసీ మెగావత్ సుమన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

భీమయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ),జూలై 26 : దేవరకొండ పట్టణానికి చెందిన గాజుల భీమయ్య దశదిన కర్మ శుక్రవారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని భీమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అనంతరం పట్టణానికి చెందిన బుచ్చయ్య మృతి చెందడంతో ఆయన మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్.రెడ్డి, చింతపల్లి సుభాశ్, గాజుల ఆంజనేయులు, వేముల రాజు, గాజుల రాజేశ్, బొడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

న్యాస్‌ను పటిష్టంగా నిర్వహించాలి : డీఈఓ భిక్షపతి

శిక్షణ సదస్సులో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, జూలై 26 : పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలపై త్వరలో నిర్వహించనున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్)నుపటిష్టంగా నిర్వహించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. న్యాస్–2024 సర్వే పై మండలాల్లో శిక్షణ ఇచ్చేందుకు 31 మండలాల్లో ఎంపిక చేసిన 160 మంది వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు(ఎంఆర్‌పీ) శుక్రవారం నల్లగొండలోని డైట్ సమావేశ మందిరంలో జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికి లీసేలా సర్వే సాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రుణాల మంజూరుకు గ్రౌండింగ్ పూర్తి చేయాలి'

సమావేశంలో పాల్గొన్న మెప్మా పీడీ కరుణాకర్

మిర్యాలగూడటౌన్, జూలై 26 : మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోమహిళా శక్తి క్యాంటిన్లు, విశ్వకర్మ, వీధి వ్యాపారులకు రుణాల మంజూరుకు గ్రౌండింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ యూ సుఫ్, మెప్మా పీడీ కరుణాకర్ కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. 2024–25 సంవత్సరానికి మెప్మా విభాగానికి సంబంధించి లక్ష్యాన్ని సిబ్బంది పూర్తిచేయాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు ముందుకు వస్తే మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికే మహిళాశక్తి క్యాంటీన్లకు సంబంధించి స్థలం గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకు అధికారులు, మెప్మా టీఎంసీ బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, టీఎల్ఎఫ్ ఓబీ మెంబర్స్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్